# ధర్మమే మూలాధారము

ధర్మయేవ సదా మూలమ్. ధర్మయేవ సదా గుణం. సమస్తములకు ధర్మమే మూలాధారము. ధర్మమునకు మించిన సద్గుణము మరొకటి లేదు. ఇట్టి ధర్మము వ్యక్తి ధర్మమనియు, గృహస్థ ధర్మమనియు, సామాజిక ధర్మమనియు, రాజ్య ధర్మమనియు నాలుగు విధములుగా ఉంటున్నాయి. ఇవన్నీ కూడను ఒక దానికొకటి ఆశ్రయించి అన్యోన్య అనురాగము చేత అభివృద్ధి చెందుతున్నవి. ఇవన్నీ కూడను అవినాభావ సంబంధము. అన్యోన్య ఆశ్రయము. వ్యక్తి ధర్మమే సరిగా లేకపోయిన గృహస్థ ధర్మము నశిస్తుంది. ఈ గృహస్థ ధర్మమే నశించిన సామాజిక ధర్మము క్షీణిస్తుంది. సామాజిక ధర్మమే క్షీణించిన రాజ్యము అధః పతనమై పోతుంది. కనుక రాజ్యముయొక్క క్షేమమంతయు వ్యక్తి ధర్మముపైనే ఆధారపడి ఉన్నది. మానవులకు ధర్మార్థ కామములనేవి పురుషార్థములుగా భావించి ఈ మూడే మానవుని ప్రధాన సూత్రములుగా విశ్వసిస్తూ వచ్చింది. ఏ దేశమునందైనా ఏకాలమునందైనా ఏ పరిస్థితులందైనా మానవునకు ఈ మూడూ ప్రధాన సూత్రములు. ఇట్టి ధర్మ శాస్త్రములను ఉద్భవింపచేసి, పోషించి, ప్రచారము చేసినవాడు మనువు. కనుక మనము ఈ మానవరాజ్యమునకు ప్రధాన సూత్రధారియై అతను తండ్రిలా నిలుస్తూ వచ్చాడు. ఈ ధర్మశాస్త్రమునకు మనువే మూలాధారము.

రెండవది అర్థశాస్త్రము. ధనము యేవిధముగా ఉపయోగించాలి. ఏవిధముగా సంపాదించాలి. ఏవిధముగా అనుభవించాలి. ఏవిధముగా దీనిని వ్యాప్తిగావించాలి అనే విషయమును చక్కగా విచారణ చేసినవాడు ఒక వ్యక్తి. అతను చాణక్యుడు. అతని మరొకపేరు కౌటిల్యుడు. అతని ఇంకొక పేరు విష్ణుగుప్తుడని. చాణిక్యుడు, కౌటిల్యుడు, విష్ణుగుప్తుడు మూడు కూడను అతనిపేర్లు. విష్ణుగుప్తుడని పెట్టినపేరు. కౌటిల్యుడనగా కౌటిల్యస గోత్రములో పుట్టినవాడు కనుక కౌటిల్యుడని మరొకపేరు. అంతేకాదు కుటిల చిత్తుడగుట చేత కౌటిల్యుడని పేరు వచ్చింది. చాణక్యుడు. జన్మించిన గ్రామము పేరు చాణక్య గ్రామము. ఆ చాణక్య గ్రామము



srisathyasaivahanamrutam

నుండి ఆవిర్భవించినవాడు కనుక ఆ గ్రామము పేరు బట్టి చాణక్యుడు. పూర్వకాలమందు ఒక్కో వ్యక్తి తన గ్రామము పురస్కరించుకొని దాని జ్ఞాపకార్థముగా వారు పేరును పెట్టుకొనేవారు. పూర్వము వైస్‌చాన్స్‌లర్ మీకు తెలుసు. ఆ గోకాక్ అనేపేరుకు యేమాత్రము అర్థము లేదు. అది గ్రామము పేరు. ఆ గ్రామము పేరు గోకాక్ అని అతను పెట్టుకున్నాడు. ఇక్కడ పండితుడు ఉంటున్నాడు ఆంధ్రప్రదేశ్‌లో. నారాయణాచార్యులు. అతను పుట్టపర్తిలో పుట్టినవాడు కనుక అతనికి పుట్టపర్తి అనిపేరు. అదేవిధముగనే ఈ చాణక్యుడు చాణక్య అనే పురమునందు పుట్టినవాడు కనుక అతనికి ఆ గ్రామము పేరుపెట్టారు. అర్థశాస్త్రము నకు ఈ చాణక్యుడు ఆధారము.

ఇంక కామశాస్త్రము. కామశాస్త్రమనగా కేవలము ఇచ్ఛాశక్తిని అభివృద్ధి పరచుకోటము. ఏవిధముగా ఈ యిచ్ఛను అభివృద్ధి గావించుకోవాలి. ఏవిధముగా పవిత్రము గావించుకోవాలి అనే విషయమును స్థాపించాడు. ఈ కామశాస్త్రమునకు వాత్సాయనుడు అనేవాడు కర్త. ఒక్కొక్క శాస్త్రమునకు ఒక్కొక్కరు ఆధారముగా నిలుస్తూ వచ్చారు. ధర్మశాస్త్రమునకు మనువు, అర్థశాస్త్రమునకు చాణక్యుడు, కామశాస్త్రమునకు వాత్సాయనుడు ఈ ముగ్గురు చాలా ఆదర్శ పురుషులు. అయితే ఈ మూడు కూడను ప్రత్యేకించి ఒకదానికొకటి వేరైనవి కాదు. ఈ మూడు కూడ ఒకదానినొకటి ఆశ్రయించి అన్యోన్య ఆశ్రయముగా పోషిస్తూ వచ్చారు. ధర్మమును అనుసరించియే అర్థము. ధనమును ధర్మరూపములో ఆర్జించాలి. ధర్మమార్గములో పోషించాలి. ధర్మమార్గములో అనుభవించాలి. అప్పుడే ఈ అర్థమునకు సార్థకత యేర్పడుతుంది. కనుక ధర్మమును పురస్కరించుకొనియే అర్థము అభివృద్ధి గావించాలి అనుభవించాలి. కామము అనగా ఇచ్ఛాశక్తి. ఈ desires కూడను ధర్మార్థమును అనుసరించియే అనుభవించాలి. ధర్మమునకు విరుద్ధముగా కాని, అర్థమునకు విరుద్ధముగా కానీ మనము ఈ కామమును అనుభవించరాదు. ధర్మార్థముగా అనుభవించిన ఇచ్ఛాశక్తియే సార్థకమవుతుంది. ఏతావాతా ధర్మార్థ కామములు మానవునికి ప్రధానమైన ప్రాణములు. ప్రాచీన కాలమునుండి ఈ విధమైన దీనిని అనుసరిస్తూ మానవులు తమయొక్క మానవత్వమును పోషించుకుంటూ వచ్చారు. అయితే అర్థకామమనేది, ధర్మమనేది కాలానుగుణ్యముగా కొంతమార్పు చెందుతూ వస్తుంటాయి. ప్రతి విషయము కూడను దేశకాల పరిస్థితుల ప్రభావము పురస్కరించుకొని మార్పుచెందుతూ

srisathyasaivachanamrutam

ఉంటుంది.

రెండవ ప్రపంచయుద్ధము ముగించి 45 సంవత్సరములైనది. ఇది ముగించటం 1945. ఏతావాతా ఆ కాలమునందే డ్రక్కర్ అనేవాడు మేనేజ్‌మెంటు గురించి వ్రాస్తూ వచ్చాడు. అప్పటి ఆ కాల పరిస్థితులను పురస్కరించుకొని ఆ మేనేజ్‌మెంటును వారు సరైనదిగా విశ్వసిస్తూ వచ్చారు. డ్రక్కర్ మేనేజ్‌మెంటు లోపల ఒక విధమైన నెగిటివ్‌ను మాత్రమే డెవలప్ చేస్తూ వచ్చాడు. 2వ ప్రపంచ యుద్ధము ముగిసిన తరువాత ఒక్కొక్క దేశములో పరిస్థితులు చాలా మార్పు చెందుతూ వచ్చాయి. అప్పటి పరిస్థితిలోపల ఈ వ్యాపారములన్నీ కూడను ఆ దేశములకు మాత్రమే సంబంధించినవిగా ఉండేవి. క్రమక్రమేణా కొంత మార్పు గావించుకుంటూ కొన్ని మార్పులను గావించుకుంటూ chrysler అనేవాడు మరొక మేనేజ్‌మెంటును ప్రారంభించాడు. ఇతను కేవలం ఒక ప్రొడక్షన్ మాత్రమే లక్ష్యంగా పెట్టుకుంటూ వచ్చాడు. ఈ ప్రొడక్షన్ అనేదానివల్ల కేవలం ధనం సంపాదించుకోవాలన్నదే అతను లక్ష్యముగా తీసుకున్నాడు. ఈ ప్రొడక్షన్‌లోగాని, మేనేజ్‌మెంటులో గాని కేవలం lifelessగా వారు భావిస్తూ వస్తున్నారు. ఈ వ్యాపారంలో మనం కొంచెం అలక్ష్యముగా ప్రవర్తించటానికి కారణం ఏమిటి? ఇవి జడమైనటువంటివి. లోక సంబంధమైన వ్యవహారములని మనము భావిస్తున్నాము. మానవుడెంత చిన్నకార్యము చేసినప్పటికీ దానిలో కొన్ని ప్రాణసమానమైనవి ఉంటున్నాయి సూత్రములు. మానవుడు పైకి ఆకారంగా కనుపించినప్పటికీ అతనిలో ఐదు విలువైన ప్రాణములు అతన్ని సంరక్షిస్తూ వస్తున్నాయి. ప్రాణ, అపాన, వ్యాన ఉదాన, సమాన అనేటటువంటి ప్రాణములు. ఇవిలేకపోతే ఇందులో ఏ ఒక్కటి క్షీణించినప్పటికి మానవుని ఆరోగ్యం చెడిపోతుంది. అదేవిధముగనే వ్యాపారములోకూడా ఐదు ప్రాణములుంటున్నాయి. ఇందులో ఏ ప్రాణం క్షీణించినప్పటికి వ్యాపారము కుంటుపడుతుంది.

**వ్యాపారంలో పంచ ప్రాణములు**

ఈ వ్యాపారములో మొట్టమొదటిది ఉత్పత్తి. పదార్థముల ఉత్పత్తి. అయితే ఉత్పత్తి చేసిన దానిని కేవలం అలక్ష్యముగా ఉంచరాదు. ఈ ఉత్పత్తియైన పదార్థములను క్రోడీకరణ చేసుకోవాలి. కలెక్షన్ చేసుకున్న వస్తువులను మనము కాపాడుకుంటూ రావాలి. ఈ రక్షింపబడినదానిని

srisathyasaivachanamrutam

మనము, ఏ మార్కెట్టుకో ఏ ఏజంట్సుకో కొంత సబంధ బాంధవ్యము కల్పించాలి. ఈ విధముగా సప్లై చేయటానికి తగిన సావధానంగా మనము డవలప్ చేసుకోవాలి. ఈ విధముగా ఇందులో ఈ ఐదు లేకపోతే వ్యాపారము కేవలము క్షీణిస్తుంది. కనుక ఈ వ్యాపారమునందు ఐదు ప్రాణములు ఏమిటి? మొట్టమొదటిది production, రెండవది collection, మూడవది protection, నాల్గవది connection, ఐదవది direction. ఈ ఐదు వ్యాపారమునకు ప్రాణములు. ఇందులో ఏఒక్కటి లేకపోయినప్పటికి, లేక క్షీణించినప్పటికి ఈ వ్యాపారములో మనము నష్టము ననుభవిస్తాము. కానీ ఒక్క production అనేది మాత్రమే తీసుకుంటే ఏవిధమైన collection లేకుండా ఉంటుంది. ఏ విధమైన collection లేకుండా పోతే యేవిధమైన protection లేకుండా ఉంటుంది. కనుక అన్నీ కూడను ఆయా సమయమునకు అత్యవసరమే. వస్తువులు protection చేసి collection చేసి protection చేసిపెట్టుకున్నాము. దానికి marketకో ఏజంటుకో ఏవిధమైన connection లేకపోతే ఇదికేవలము క్షీణించి పోతుంది. ఈ పదార్థము. రైలుకు ఇంజనుముందు గార్డువెనుక. కనుక ప్రొడక్షన్ అనేది ఇంజను. డైరెక్షన్ అనేది గార్డు. ఈ ప్రొడక్షన్‌కి డైరెక్షన్‌కి మధ్య కలెక్షన్, ప్రొటెక్షన్, కనెక్షన్ ఉంటున్నాయి. ఈ ఐదింటిని లక్ష్యములో పెట్టుకున్నామంటే మనము మేనేజుమెంటు ఏవిధముగా దీనిని అనుభవించాలనే విషయము గుర్తించుకోవచ్చును.

అయితే ఈ పంచప్రాణములు nature of nation సంబంధించినదిగా ఉంటుండాది. ఆయా దేశములయొక్క పరిస్థితుల ప్రభావములు, ఆయా దేశములయొక్క disciplineను అనుసరించి ఈ వ్యాపారము సంబంధించినదిగా ఉంటుండాలి. నేటి వ్యాపారములన్నీకూడను ఒక్క nationకు సంబంధించినది గాలేదు. Internationalగా ఉంటున్నది ఈ వ్యాపారమంతా ఇప్పుడు. మనం అనేక మిషన్లు విదేశములనుండి తెప్పించుకుంటున్నాము. ఆ మిషను ఏమైనా చెడిపోతే ఆ పార్ట్సును విదేశములనుండి తెప్పించుకుంటున్నాము. ఈ విధమైన వ్యాపారము nation, internationalగా వ్యాప్తి అయిపోయింది. ఒక చిన్న example. కారులో corborator ఉంటున్నాది. ఈ corborator లోంచి పెట్రోలు పోవటానికి చిన్నపైపు ఉంటుంది. దానిపేరు జెట్రీ. ఈ జెట్రీ మన ఇండియాలో తీసుకుంటే ఒక రూపాయకు లేక రెండు రూపాయలకు లభిస్తుంది. దీనినే అమెరికా నుండి తెప్పించుకుంటే రెండు వందలు

sri sathyasai vachanamrutam

లేక రెండు వందలయాభై రూపాయలవుతుంది. ఇది పూర్వకాలమందు జరిగేది. ఈ జెర్రీ అనే చిన్నపైపును మనము ఇక్కడ తయారు చేసుకోలేకపోయాము. ఇప్పుడు కూడను కొన్నివ్యాపారములలో మీరు గుర్తించవచ్చు. మన భారతదేశములోపల మారుతీ కార్లు ప్రొడక్షన్ చేస్తున్నారు. వీటిని assemble మాత్రమే చేస్తున్నాముగాని పార్ట్స్ అంతా విదేశానివి. దీని హారను జపాన్ నుండి వస్తుంది. వారు సప్లై చేస్తున్నారు. ఈ మారుతీకారు హారన్ మూడు నెలలోనే అది శిథిలమై పోతున్నది. పనిచేయటం లేదు. కారణం ఏమిటి? జపాన్ లోపల వారు హారన్ ఉపయోగపెట్టనవసరం లేదు. వారి వాతావరణము బట్టి ఆ హారన్ ఆ విధముగా ప్రొడక్షన్ చేశారు. భారతదేశముయొక్క పరిస్థితి బట్టి మనము అడుగడుగుకు హారన్ వేయాలి. తద్వారా మూడు నెలల లోపలే పోతున్నది. ఈనాడు ఈ ఇంటర్‌నేషనల్ వ్యాపారములో ఈ విధమైన అవస్థలు యెన్నో జరుగుతున్నాయి.

కనుక ఒకసామాను ఒకదేశము మరొకసామాను మరొకదేశము ఈవిధముగా కల్తీచేయటంచేత ఒక విధమైన ప్రమాదముకూడా జరుగుతూ ఉంటుంది. ఇది సరియైనది కాదు. ఏదైనా ఒక పదార్థమును మనము ఉత్పత్తి చేయాలంటే ఆ పదార్థమునకు సంబంధించిన అంగములు, ఉపాంగములన్నియు మనకై మనము తయారు చేసుకునేటట్లుగా ఉండాలి. అప్పుడే మనకు adjustment understand చేసుకోవటానికి అవకాశము ఉంటుంది. ఇప్పుడు చూడండి car drive చేస్తుంటారు. Accelerator ఒకరు డ్రైవింగు ఇంకొకరు చేస్తుంటే ఏక్సిడెంటు అయిపోతుంది. కనుక accelerator, stearing ఒకరి control లోనే ఉండాలి. అప్పుడే కారుసరియైన రీతిలో డ్రైవ్ చేయవచ్చు. ఈనాడు కంట్రోల్ ఒకరి చేతిలో ఉన్నది. డ్రైవింగు మరొకరి చేతిలో ఉంటున్నాది. అందువలన మనవ్యాపారములో చాలా కష్టములు, నష్టములు కడపటికి మూసివేయటము జరుగుతున్నది. కనుక వ్యాపార విషయములోపల కేవలము ఒక మేనేజ్‌మెంటు చెప్పినట్లే కాదు. అనేక విధమైన విషయములను చక్కగా విచారణచేసి తగినరీతిలో గుర్తించి అర్థము చేసుకోవాలి.

**వ్యాపారంలో విశాల భావములు ఉండాలి**

మరికొన్ని విషయములు కూడా మీరు గుర్తించాలి. వ్యాపార సంబంధమైన విషయముల



srisathyasaivachanamrutam

లోపల మనము ఒక్కొక్క పదార్థము ఎంతవరకు దీనికి సరియైన విలువ అవుతుంది. ఒక పదార్థము మనము ఉత్పత్తి చేశామంటే దీనికి అయ్యే ఖర్చు ఎంత? దీనిపై లాభం ఎంత? దీనిపై టాక్స్ ఎంత? ఈ విధమైన ఖర్చు అంతా తీసుకుని అప్పుడు దీనిపై ఎంత లాభం వస్తుంది. ఆ విషయమునే చాణక్యుడు అర్థశాస్త్రములో చక్కగా బోధిస్తూ వచ్చాడు. వచ్చిన ఆదాయము లోపల ఒక కాలు భాగము భవిష్యత్తుకు భద్రము చేయాలి. మూడు భాగములు ఈ ఫ్యాక్టరీ productionకు collection, protection, directionకు ఉపయోగపెట్టాలి. అయితే ఈనాటి పరిస్థితి లోపల చాలామంది లీడర్సుగా ఉంటారు. లీడర్సు అనగా ఎవరంటే తాతా, బిర్లా, కిర్లోస్కర్ వీరంతా. వీరుకూడను పూర్వము మేనేజర్సే. ఇప్పుడు దండిగా డబ్బు సంపాదించటము చేత వీరంతా లీడర్సుగా తయారయ్యారు. ఈ లీడర్సు చేసే అశ్రద్ధ ఏవిధముగా ఉంటుందో మీరు చక్కగా గుర్తించాలి. ఒక్కొక్క ఫ్యాక్టరీకి share holders ఉంటుంటారు. ఈ share holdersలో అతను పదిలక్షలు ముందు పెట్టి ఉంటాడు. ఈ షేర్ మొదటి సంవత్సరములోనే తాను తీసుకుంటాడు. తన ధనము తనకు చిక్కాక తన ఫ్యాక్టరీపై శ్రద్ధ వహించడు. కనుక ఈ ఫ్యాక్టరీస్ అలక్ష్యముగా అశ్రద్ధగా మారిపోతున్నాయి. కనుక ఈ లీడర్సులో ఉన్న దుర్గుణము యేమంటే మొట్టమొదట తన మొత్తాన్ని తాను తీసుకోటానికి ప్రయత్నిస్తాడు. ఫ్యాక్టరీ అభివృద్ధిగాని, దీనిని సరియైన రీతిలో వ్యాప్తిగావించటంగాని ఆ విశాల భావము చాలావరకు వారిలో లేదు. నా పెట్టుబడి నాకు వచ్చేసింది. తరువాత ఏమైనా అయిపోనీ, మూడు భాగముల మేనేజర్సు ఈ విధముగానే ఉంటారు. తద్వారానే ఈ ఫ్యాక్టరీస్ కొంతవరకు శిథిలమై పోవటానికి అవకాశమై పోయింది.

కానీ చాణక్యుని తత్త్వములోపల ఎప్పుడు కూడను ఇలాకాదు, దుడ్డు blood roll అవుతూ ఉంటేనే క్షేమంగా ఉంటుంది. సర్వత్ర వ్యాపించినట్లైన ఆ ప్రదేశము క్షేమంగా ఉంటుంది. Blood ఏవిధంగా circulation కావాలో అదేవిధముగా దుడ్డు కూడను circulation కావాలి. ఇది చాణక్యుని అర్థ శాస్త్రములో ప్రధానమైనది. నందరాజులు ఈ రాజ్యమును చంద్రగుప్తుని ఓడించి అతనిని దేశ బహిష్కరణ గావించారు. చంద్రగుప్తుని రాజ్యములో చంద్రగుప్తునికి సహాయముగా ఉండేవాడు చాణక్యుడు. చంద్రగుప్తుడు ఓడిపోవటంచేత ఈ చాణక్యునికి చాలా కష్టమై పోయింది. ఇతను ఓడిపోటానికి కారణము ఏమిటి అని ఆ కారణమును



sri sathyasai vahamrutam

చక్కగా పరిశీలన చేయటానికి ప్రయత్నించాడు. మారువేషము వేశాడు. వేషము మార్చి దేశమంతా సంచరించాడు. చాణక్యుని ఎవరు గుర్తించలేకపోయారు. అయితే ఆకాలములో ఏవిధముగా ఉండేదంటే గృహస్థ ధర్మము. ఎవరు అతిథి అభ్యాగతి ఇంటికి వచ్చినప్పుడు వారిని ఆదరించి వారికి తగిన భోజన సౌకర్యములు చూసి గౌరవించేవారు. ఒకనాడు ఒక ఇంటికి తాను వెళ్ళాడు చాణక్యుడు. ఒక వృద్ధురాలైన స్త్రీ లోపలికి ఆహ్వానించింది. ఈనాడు మీరు మాఇంటికి వచ్చి భోజనము చేసి పొండి అని ప్రార్థించింది. ఆమెకు ఒక మనుమడు ఉండేవాడు. ఆనాటి ఆచారము ఏమంటే ఎవరైనా అతిథి అభ్యాగతి వచ్చినప్పుడు వారు ఇంటివారితో కూర్చొని భుజించాలి. ఏదో వచ్చిన వారిని ఒంటరిగా తినమనటం గౌరవం కాదు. ఇంటి వారుకూడను కూర్చోవాలి. అంతరార్థమేమనగా ఇంటివారికి బయటివారికి సమానమైన భోజనము వడ్డించటము అనేటటువంటి ధర్మము. ఇప్పుడు ఏమి చేస్తారంటే బంధువులు ఎవరైనా వచ్చారంటే వారికి మాత్రమే స్పెషల్ చేసిపెడతారు. ఇంటివారు ఏదో ఒకటి తింటారు. ఆనాటి ధర్మ శాస్త్రమునకు ఇది చాలా విరుద్ధము. ఇరువురు సమానముగా భోజనము చేయాలి. ఆ వృద్ధురాలు ఉడుకు ఉడుకు దోశలు వేసింది పాపం. రెండు తెచ్చి ఇరువురికి చెరొకటి వేసింది. మనుమడు ఏమి చేశాడు. ఈ దోశలు మధ్యలో విరుచుకుని తింటూ వచ్చాడు.

రెండవ దోశ తిరిగి మధ్యనుండి ప్రారంభము చేశాడు. ఆమెకు అనుకోకుండానే నోటినుండి వచ్చింది 'ఏమిటిరా చంద్రగుప్తుని రాజ్యపాలన వలె నీవు కూడా అలా తింటున్నావు' అంది. చూశాడు. ఏమి చంద్రగుప్తుని రాజ్య పాలనమునకు ఈ పిల్లవాడు దోశ తినటానికి ఏమి సంబంధము. ఇంకొక దోశ వేయటానికి వచ్చినప్పుడు తాను వినయముగా ప్రశ్నించాడు. 'అవ్వగారూ! చంద్రగుప్తుని రాజ్యపాలనకు, ఈ కుఱ్ఱవాడు దోశ తినటానికి సంబంధము ఉందా' అడిగాడు. 'చంద్రగుప్తుడు ఓడి పోటానికి కారణం తెలుసా నీకు అని అడిగింది' వృద్ధురాలు. రాజ్యమునకు చుట్టూ సైన్యము పెట్టికాపాడకుండా కేవలం తన కేంద్రములోనే సైన్యము పెట్టుకొని కాపాడుకుంటూ రావటంవలనే ఓడిపోయాడు. రాజ్యమునకు అన్నివైపులా రక్షిస్తూ రావాలి కాని సైనికులు కేవలము capital లో పెట్టుకుంటే తాను ఏవిధముగా గెలుస్తాడు. అందరూ అందులో ప్రవేశించారు. ఈ చంద్రగుప్తుని ఓడించారు. అదేవిధముగనే నామనుమడు దోశ

sri sathyasai vahamrutam

మధ్యనుండి తింటున్నాడు. చుట్టూ ఉన్న దానిని తినటానికి ప్రయత్నించటం లేదు. అలక్ష్యం చేస్తున్నాడు' అన్నది. ఒక్క దోశతో చాణక్యుడు అర్థాన్ని గ్రహించాడు. చాణక్యునియొక్క తెలివితేటలు, అతను కౌటిల్యుడు కూడను, చిన్నచిన్న విషయములలోపల ఏది రైటో ఏది తప్పో ఏది సత్యము ఏది అసత్యము ఏది అనుభవించవలసినది, ఏది విసర్జించవలసినది అని ఈ విధముగా చక్కగా గుర్తిస్తూ వచ్చినటువంటివాడు చాణక్యుడు. ఈవిధముగా గూఢాచారియై రాజ్యమంతా సంచరించి ఈ చంద్రగుప్తుడు అపజయము కావటానికి కారణము లేమిటో అన్నీ కనుక్కున్నాడు. దానికి తగిన పద్ధతులంతా చేసుకున్నాడు. ఎట్లైనా చంద్రగుప్తుని రాజుగా చేయాలి. పట్టుపట్టాడు. కట్టకడపటికి తన సంకల్పము నెరవేరి చంద్రగుప్తుని రాజు చేశాడు.

**అర్థశాస్త్రము**

అప్పటినుండి ఈ అర్థశాస్త్రమును ఏవిధముగా ఉపయోగించాలి. పంటలుగానీ, పదార్థములుగానీ ఏది ఉత్పత్తి చేసినా భవిష్యత్తుకు అర్థభాగము పెట్టాలి. క్షామము రావచ్చు. అప్పుడు పదార్థములను ఇతర దేశములనుండి మనము సప్లై చేయించుకోకూడదు. మనము దాచిపెట్టినది ఈ క్షామ పరిస్థితిలో ఉపయోగపెట్టాలి. ఇంక కాలు భాగము దేశముయొక్క సంరక్షణకు ఉపయోగపెట్టాలి. అనగా మిలట్రీ. ఈ విధముగా రాజ్యపాలనలోపల తగిన భద్రతను చూచుకోవాలని నిర్దేశించాడు. వ్యాపార సంబంధమైన దానిలో కూడను చక్కని ఆదర్శము నందించాడు. ఈనాడు బ్యాంకులు ఎట్లా ఉన్నాయంటే మనకు ఇచ్చేది 10% వారు తీసుకునేది 15% మనము ఒకలక్ష రూపాయలు బ్యాంకులో పెట్టామంటే సంవత్సరము 10% వడ్డీ యిస్తారు మనకు. Business వారు పోయి బ్యాంకులో అప్పు తీసుకుంటే వాని నుండి 15% తీసుకుంటారు. చాణక్యుడు ఆ పద్ధతి తప్పు అన్నాడు.

ఒకనూరు రూపాయలు ఒకవ్యక్తికి అప్పుయివ్వటం, వాడు సంవత్సర సంవత్సరమునకో నెలనెలకో వడ్డీ చెల్లించనక్కరలేదు. 10 సంవత్సరములైన తరువాత 200 రూపాయలు ఇచ్చేస్తే వడ్డీవద్దు అసలు వద్దు. ఇచ్చినబాకీ చెల్లిపోతుంది. దీనిలో ఒక చిన్న విషయాన్ని కూడా గుర్తించాలి. ఈ పది సంవత్సరముల లోపల ఈనూరు రూపాయలు తీసుకున్న వ్యక్తియే మరణిస్తే తిరిగి తనకుమారులు తీర్చనక్కరలేదు. దానితో ముగిసిపోవాలి. ఈనాడు అప్పు తీసుకున్నవాడు

sri sathyasai vachanamrutam

మరణిస్తే వాని ఇంటిపైన, వాని బిడ్డలపైన, వారసులపైన అంతా కూడను సవారీ చేస్తారు. ఇది చాలా తప్పు అన్నాడు. ఇది కేవలము ఒక వ్యక్తికి సంబంధించినదేగాని, వ్యక్తి తీసుకున్న దానికి ఫ్యామిలీకి ఏమాత్రము కనక్ట్ చేయకూడదు. చాణక్యుడు అర్థశాస్త్రమును సరియైన రీతిలో ఉపయోగపెడుతూ వచ్చాడు.

ఈనాడు అన్నీ తారుమారవుతూ వస్తున్నాయి. మేనేజ్‌మెంటు అనగా కేవలము మానవత్వాన్ని గుర్తించాలి. అదే మొట్టమొదట చెప్పాను mind of man. నేను మానవుడను. నన్ను ఇతరులు బాధించినప్పుడు నేను ఏవిధంగా బాధపడతాను ఇతరులను మనం బాధించినప్పుడు వారుకూడను అదేవిధముగా బాధపడతారనేది గుర్తించాలి. సమత్వాన్ని గుర్తించాలి. అదే mind of man. నాది నేను అని పెట్టుకున్నప్పుడు ఇది animal mindగా వస్తుంది. అందరిలోఉన్న మైండ్ తత్త్వము ఏకత్వముగా భావించాలి. ఒక మేనేజరు వచ్చి నిన్ను తిట్టాడంటే నీవు ఎంత కష్టపడతావు. నీవు ఇంకొక వర్కరును ఆ విధముగా తిడితే వాడుకూడా ఎంత కష్టపడతాడు అనేది మేనేజరు గుర్తించుకోవాలి. నేను మేనేజరుననే అధికారము అక్కడ చలాయించరాదు. ఈ అధికారము వినియోగించుకోవాలంటే వర్కులో మాత్రమే వినియోగించుకోవాలి. వ్యక్తి పైన వినియోగించకూడదు. ఇది mind of man అని అన్నింటియందు మొట్టమొదట ఒక్క దానిని గుర్తించుకుంటే అన్నీ కూడను సమన్వయమైపోతాయి. అదే awareness of atma.

ఆత్మతత్త్వము మనం గుర్తించుకుంటే ఇక అన్నీ కూడా అందులో ఏకమైపోతాయి. ఒక్కొక్క రూములో ఒక్కొక్క బల్బువేస్తారు మీ హాస్టలులో ఒక్కొక్క రూమ్‌కు ఒక్కొక్క స్విచ్ ఉంటుంది. కానీ అన్నింటికి కలసి ఒక main switch ఉంటుంది. Mainswitch off చేసి రూమ్‌లో switch ఆన్ చేసినా బల్బులు వెలగవు. Main switch ఆన్ చేసి రూమ్‌లో switch off చేసినా ఫరవాలేదు. అదేవిధముగా ఈ ఆత్మఅనేది main switch. దానిని మనం వదలి ఇంక మిగిలిన స్విచ్‌లను ఆన్ చేసినా లైటు రాదు. కనుక మొట్టమొదట మనము ఆత్మతత్త్వమును అర్థము చేసుకోవాలి. ప్రతి ఒక్కరియందు ఉండినది ఆత్మయే. వేరువేరు గుణములు వేరువేరు వ్యక్తులందు ఉంటున్నాయి కానీ అందరియందు సమానంగా ఉన్నది అదే. ఆత్మతత్త్వమంటే

srisathyasaivachanamrutam

ఏమిటి? ఈ conscious అనేటువంటిది. తృప్తి లేకుండా ఏమిచేసినా ప్రయోజనము ఉండదు. నీదోషాన్నిగానీ నీమంచిగానీ అంగీకరించటము లేకపోవటము conscience మీద ఆధారపడి ఉంటుంది. నీ దోషాన్ని నీవు మూసిపెట్టి ఇతరులకు యేదోషము లేదని వాదించినప్పటికిని నీ conscience ఇది ఒప్పుకోదు. నీవు ఎన్ని విధాల మూసిపెట్టినా లాభము లేదు. Conscience అనేది ఎప్పుడూ సత్యాన్ని చెబుతుంది. అది పరులకు కాదు నీకే చెబుతుంది. అదే internal talk అనేది. అదే internal connection అనేది. దేహమునకు దేహమునకు బాహ్యరీతిలో దూరముగా ఉండవచ్చును. కాని అంతర సంబంధమైన కనక్షన్ ఎంతదూరములో ఉన్నాగానీ అది నిన్ను వదలిపెట్టదు.

దీనికొక చిన్న ఉదాహరణము. నీవు ఒక ఇంటిలో రూమ్‌లోపల నివసిస్తూ ఉంటావు. ఆ రూమ్‌లో ఎన్నో ఎలుకలు ఉంటున్నాయి. ఎన్నో చీమలు ఉంటున్నాయి అన్నీ రూమ్‌లోనే ఉంటున్నాయి. చాలా సమీపములోనే ఉంటున్నాయి. కానీ నీవు పట్టించుకోవు. ప్రేమించవు. నీప్రక్క ఇంటిలో ఎంతోమంది ఉంటుంటారు. వారిని గురించి నీవు పట్టించుకోవు. నీ బ్రదర్ లేక నీకుమారుడో అమెరికా దేశములో ఉంటున్నాడు. చాలాదూరము. వాని నుండి ఒక వారం కవరు లేకుండాపోతే చాలా పరితపిస్తావు. కారణం ఏమిటి? అది అంతరసంబంధమైనది. అంతర సంబంధమైనది అవటం చేత దేహము ఎంతదూరములో ఉండినప్పటికిని బంధము దగ్గర చేస్తుంది. కేవలము అంతర సంబంధమైన ఈ విధమైన సంబంధము ఆకట్టుకుంటుంది. బాహ్య సంబంధము యేమాత్రము నీవు లక్ష్యము చేయవు. అదే ఇష్ట అయిష్టములపైన ఆధారపడి ఉంటుంది. నీప్రక్కింటిలో ఎవరున్నారో లేదో అనేదికూడా నీవు ఎంత గుర్తించవు ఇష్టం లేకపోతే. బొంబాయిలో సినీమాయాక్టరు మనోజ్‌కుమార్ ఎక్కడ ఉన్నాడంటే వాని అడ్రస్సు అంతా నీకు తెలుసు. కారణమేమిటి? అతనిపై ఉండే అభిమానం చేత ఆ డీటైల్స్ అన్నీ నీవు తెలుసుకుంటున్నావు.

నీ ప్రక్క ఇంటిలో సమీపములో ఉన్నవాని గురించి నీవు తెలుసుకోవు. అయితే బహిర్ముఖముగా, అంతర్ముఖముగా connection ఉండినప్పుడు ఇది రెండు విధాలా అభివృద్ధి చెందుతుంది. మీరు చిన్నపిల్లలు. మీకు బాగాతెలుసును. మీకు పెండ్లికాక పూర్వము

srisathyasaivachanamrutam

మీ ప్రక్కయింటిలో ఒక అమ్మాయి ఉందనుకోండి కాని ఆ అమ్మాయికి ఎన్ని జబ్బులు చేయవచ్చును. చాలా ప్రమాదస్థితి కూడా సంభవించవచ్చు. ఇంటిలో ఉన్నవారంతా ఏడుస్తూ ఉన్నా నీవు అది లక్ష్యము చేయవు. వాళ్లంతా ప్రక్కనే ఉండి ఏడుస్తున్నారు. నాకు చాలా distrubance అని నీవు చాలా విసుక్కుంటావు. కానీ కొంతకాలమైన తరువాత ఆ అమ్మాయే నీకు వైఫ్ కావచ్చు. ఆ అమ్మాయి వైఫ్ అయిన తరువాత ఆ అమ్మాయికి కొంచెం కడుపునొప్పి వచ్చిందంటే నీవు ఆఫీసుకి లీవ్‌లెటరు వ్రాసేస్తావు. ఇంతకు పూర్వము ఎంతో ప్రమాద పరిస్థితి వచ్చినప్పుడు ఇల్లంతా ఏడుస్తూఉంటే నీకు distrubance అనుకున్నావు. ఇప్పుడు చిన్న కడుపునొప్పి వస్తే నీవు ఎందుకు ఆఫీసుకి లీవ్‌లెటరు వ్రాయటము? ఇదే అంతర సంబంధము ఏర్పడింది. ఇది మానసికముగా హృదయ సంబంధమైన సంబంధము. మానసికంగా ఆమె నా వైఫ్ అనేముద్ర పడేటప్పటికి హృదయము విశాలమవుతుంది. కనుక ఇక్కడ పోజిటివ్, నెగెటివ్ రెండూ ఏకమైపోతున్నాయి.

**పనిపై శ్రద్ధ ఉంచండి**

అదేవిధముగా ఈ business లోపల Druker negative క్రింద తీసుకుపోయాడు. ఈ negative business క్రమక్రమేణా క్షీణిస్తూ వచ్చింది. ఆ Druker తిరిగి ఇంకొక బుక్కు వ్రాస్తూ వచ్చాడు. అతనికి ఇంచుమించు 83 సంవత్సరములు. పూర్వము వ్రాసిన బుక్ ఆనాటి పరిస్థితుల ప్రభావము పురస్కరించుకొని వ్రాసినది. ఇప్పుడు చాలామార్పు రావాలని తానే గుర్తించాడు. Positive లేక negative ప్రయోజనం లేదన్నాడు. పోజిటివ్ అంటే ఏమిటి? కేవలము దేనిపైన శ్రద్ధ. ధనము సంపాదించటము పైన శ్రద్ధ. కాదు. కాదు, నీ వర్క్ పైన శ్రద్ధ. ఈనాడు వర్క్‌పైన శ్రద్ధ క్షీణించిపోయింది. అందుచేత ఫ్యాక్టరీస్ అంతా మూతపడిపోతున్నాయి. ఈ పదార్థములయొక్క విలువ అధికము కావటానికి కారణము ఏమిటి? విద్యార్థులు చక్కగా గుర్తించాలి. జపాన్‌లో ఉండిన వ్యక్తులందరు వారికి దేశాభిమానము ఉంది. దేశముయొక్క అభివృద్ధిని తాము ప్రధానముగా చూచుకోవాలి అనే విశ్వాసము ఉండాలి. చాలా తక్కువ జీతము. వారు జీతాలను ఏమాత్రము లక్ష్యము చేయరు. జీతములు తక్కువ ఉండటముచేత పదార్థముల విలువకూడను తక్కువగా ఉంటుంది.

ఈ వర్కర్స్‌లో ఉండిన ప్రధానము ఏమిటి? Spirit of work. ఇది వారిలో చాలా అధికముగా ఉంటుంది. వర్క్ మనము బాగా చెయ్యాలి. అది ఘనత. ఈనాడు మన భారత దేశములో spirit of work క్షీణించింది. వర్క్ తక్కువ చెయ్యాలి. జీతము ఎక్కువ కావాలి. అందువలనే పదార్థముల విలువ అధికమైపోతూ వచ్చింది. నీవు వాచ్ తీసుకోండి, ఇంకేమైనా బొమ్మలు తీసుకోండి జపాన్ లోనే చాలాచీప్. ఎందుకోసం? ఆ వర్కర్స్ జీతము తక్కువ కనుక. వాటి విలువ తక్కువ. ఈనాడు వర్కర్స్ జీతం చాలా ఎక్కువ ఉండటం వలన పదార్థము తక్కువ. ఈనాడు వర్కర్స్ జీతం చాలా ఎక్కువ ఉండటం వలన పదార్థము విలువ కూడా ఎక్కువైపోయింది. ఇంకొక విషయము గుర్తించాలి. నీకు నెలకు 500 రూపాయలు జీతము వస్తుంది. ఇంకా promation కావాలి. ఇంకా జీతము ఇంక్రీజ్ చేయలి అని నీవు మొండి పడతావు. 600 రూపాయలు చేస్తారు. ఎక్కువ వచ్చిందని సంతోష పడుతున్నావు గానీ నీవు ప్రొడ్యూస్ చేసిన పదార్థము విలువ పెరిగిపోతుంది. ఆ పదార్థము కొనాలంటే తిరిగి ఇవ్వవలసి వస్తుంది. తిరిగి ఐదు వందలే మిగులుతుంది. ఎక్స్‌ట్రా ఇచ్చిన నూరురూపాయలు పదార్థము పై వినియోగము చేయవలసి వస్తుంది. జీతము పెరిగిందని సంతోషిస్తున్నావు గానీ ఆ పదార్థము పొందాలనుకున్నప్పుడు తిరిగి ఆ జీతము ఇవ్వవలసి వస్తుంది. అంతవరకు పోనక్కర లేదు. నీకు 500 రూపాయలు జీతము వచ్చినప్పుడు నీయింటివారు బాడుగ 200 అని తీసుకుంటున్నారు. నీకు 600 అయిందంటే ఇంకో నూరు ఎక్కిస్తారు రెంట్. ఈ విధమైన బాలెన్సు మొదటినుండి డెవలప్ చేసుకుంటూ వచ్చేసింది.

నీకు నాలెడ్జ్ ఉందని విఱ్ఱవీగవచ్చు. నాలెడ్జ్‌కి తగిన పోషణ ఉండినప్పుడే అది బాలెన్స్‌గా ఉంటుంది. మొట్టమొదటిది నాలెడ్జ్ అది టాప్ లెవల్‌లో ఉంటుంది. నాలెడ్జ్‌ని మనము స్కిల్ చెయ్యాలి. నాలెడ్జ్‌ని స్కిల్ చేయటంలేదు. కిల్ చేస్తున్నారు. ఈ నాలెడ్జ్‌ని కిల్ చేయటం వలన బాలెన్స్ తప్పిపోతున్నాది. కానీ ఈనాడు మీరు ఒక్క నాలెడ్జ్‌ని మాత్రమే ఆధారము చేసుకుంటున్నారు. బాలెన్స్ తప్పిపోతున్నదని మీరు గుర్తించటం లేదు. లైఫ్ అంతా బాలెన్స్ పైనే ఉంటున్నది. వ్యాపారము లోగానీ, మేనేజ్ మెంటులోగానీ ఈ బాలెన్స్ ఉంటుండాలి. Workers, market, transport, Production, raw material, current, water ఇవన్నీ వారికి దేనికది సరైన రీతిలో ఉందా అనే బాలెన్స్‌వారు చక్కగా గుర్తించాలి.

srisathyasaivahini.org

అన్నింటియొక్క సమతను మనం భావించినప్పుడే మనము ఆశించిన ఫలితము లభిస్తుంది. ఈ విధముగా వ్యాపార సంబంధమైన విషయము లోపలే కాకుండా మనజీవిత సంబంధమైన విషయములో కూడను ఈ బాలెన్స్ చాలా అత్యవసరము. మానవ జీవితములో అనేక కష్టములు నష్టములు, దుఃఖములు, విచారములు సంభవిస్తూ ఉంటాయి. అన్నిటికి ఒక విధమైన బాలెన్స్ ఉండాలి. ఒక్క నిమిషములో ఆనందించటము ఒక్క నిమిషములో ఏడ్చటము ఈ విధముగా ఉంటుంటే మనలో బాలెన్స్ పూర్తిగా క్షీణిస్తుంది. దుఃఖము సంభవించింది. దుఃఖమునకు ఫలితము ఉంటుందని కొంతవరకు దానిని నిగ్రహించాలి. ప్రపంచములో ఒక చోట మిట్టవుంటుంటే మరొక చోట పల్లము ఉంటుంది. ఈ రెండింటి సమత్వము ఎప్పుడు కూడను ఏకత్వముగా ఉంటుంది. ఒకడు బావిని త్రవుతూ ఉంటాడు. ఆ బావి త్రవ్వుతున్నప్పుడు ఆ మట్టిఅంతా గుట్టమాదిరి అవుతుంది. గుట్టకు ప్రక్కనే గుంత ఉంటుంది. గుంటను చూసేవాడు క్రిందికి చూస్తాడు. గుట్టను చూచేవాడు పైకి చూస్తాడు. గుట్టను ఎక్కాలి గుంతను దిగాలి. అయితే గుట్ట ఏమిటి? గుంత ఏమిటి? గుంత మట్టే గుట్టమట్టి. గుట్టమట్టే గుంత మట్టి. ఆ గుట్ట మట్టి గుంతలోవేస్తే సమమవుతుంది. ఇప్పుడు కొంతమంది దగ్గర డబ్బు దండిగా చేరింది. ఒకని దగ్గర దండిగా కోట్లు చేరిందంటే ఎక్కడో వాడు గుంత తవ్వాడు. గుంత లేక ఇంత చేరటానికి వీలులేదు. ఆ గుట్ట మట్టి తీసి గుంతలను పూడ్చాలి. అది బాలెన్స్. ఈ విధమైన బాలెన్స్ ఆధారము చేసుకుంటూ వచ్చాడు చాణక్యుడు. ఆర్థిక శాస్త్రమునందు చాణక్య శాస్త్రము చాలాగొప్పది.

**ధర్మశాస్త్రము అత్యవసరము**

నిత్యజీవితమునకు ధర్మశాస్త్రము అత్యవసరము. అర్థధర్మములను రెండింటిని ఏకము చేసినప్పుడు కామము పవిత్రముగా మారిపోతుంది. ఒక desire వచ్చింది. ఆ desire వచ్చిన తక్షణమే ఆచరణలో పెట్టకూడదు. ఇది ధర్మ సంబంధమైనదా కాదా అని విచారించాలి. ధర్మమే కాకుండా అర్థశాస్త్రమును కూడా విచారించాలి. నాశక్తి ఏమిటి? దాని శక్తి ఏమిటి? దానికి నాకు సరియైన సంబంధము కుదురు తుందా? చిన్న ఉదాహరణము తీసుకోండి. మీకు ఆ వయస్సులోపల హత్తుకునే సరైన ఉదాహరణ చెప్పినప్పుడు అర్థమవుతుంది. నీవు

srisathyasaivahanamrutam

ఒక మేనేజరుగా ఒక కంపెనీకి వెళతావు. చదువుకున్నావు. మేనేజర్‌గా వచ్చావు అంతే గానీ నీకుటుంబము చాలా బీదకుటుంబము. కానీ ఆ కంపెనీకి లీడర్‌గా ఉండిన అతనికి బిడ్డఉంది. ఆ బిడ్డను నీవు పెండ్లిచేసుకోవాలని అనుకుంటావు. అప్పుడు నీయొక్క అర్ధశాస్త్రమును విచారణ చెయ్యాలి. నా అర్ధము ఏస్థాయిలో ఉంది వాని అర్ధము ఏస్థాయిలో ఉంది. దీనికి సంబంధము కుదురుతుందా! ఇలాంటి వాటికి భ్రాంతి పెట్టుకోవటం చాలా తప్పు. అక్కడ ధర్మమేర్పడిపోతుంది. ఈ విచారణ చేయకపోతే నీవు ఒక మాడ్‌గా మారిపోతావు. మాడ్ కాదు బాడ్‌గా కూడా మారిపోతావు. నీ మేనేజ్‌మెంట్ కూడా ఊడిపోతుంది. కనుక ధర్మాన్ని అర్ధాన్నీ విచారణ చేయకుండా నీ desireను మాత్రమే కోరితే తప్పక నీ భవిష్యత్తుకే ప్రమాదము ఏర్పడుతుంది. కనుక చిన్నచిన్న విషయములందు కూడను విషయములందుకూడను ఆనాడు ధర్మశాస్త్రము అర్ధశాస్త్రము ఆదర్శము నందించింది. ఇంకా మీరు లీడర్సు కావలసినవారు. జీతమునందు లక్ష్యము పెట్టుకోకండి. వర్క్‌ను మనము సాధించాలి. ఈ ఫ్యాక్టరీని మనము అభివృద్ధి చేయాలి. ఇది ఏవిధముగా అభివృద్ధి అవుతుంది. మొట్టమొదట appointmentలో 1500 వస్తుంది అనుకోండి. BA Pass చేసి MBA పాస్ చేస్తే 1500 రూపాయలేనా అని compare చేసుకోవద్దు. మొదట నీవు చేరు. నీవు పనులంతా సంతృప్తికరముగా అందించు. అప్పుడే వారికి satisfaction అవుతుంది. నీకు salary ఎక్కువ చేస్తారు. నీ desireను సరియైన మార్గములో ప్రవేశపెట్టాలి. ఈనాడు desires పెరిగిపోతున్నాయి. Less lugage more comfort make travel a pleasure, desiresను తక్కువ చేసుకోవటమే ఉత్తమ మార్గమని బోధిస్తుంది. ఈ విషయంలో workers కావాలి. work చేయాలి. అప్పుడే మీ విలువ కూడా అధికమైపోతుంది.

మీకందరికి తెలుసు. జపానువారు మొట్టమొదట అమెరికాలో అన్ని విధాలా సంబంధము పెట్టుకున్నారు. అన్ని విషయాలుకూడా అమెరికా దగ్గరనుండే నేర్చుకున్నారు. ఈనాడు అమెరికా వారినిమించి ఉంటున్నారు. అమెరికా ఏడుస్తూ ఉంటున్నది. నాశిష్యులే నాకు పోటీగా ఉన్నారే అని. కారణము ఏమిటి? అమెరికా వారికి అహంకారము, వీరికి వినయము. humility వచ్చినప్పుడు ఆ వర్క్‌పైన concentrate చేస్తారు. అంతేకాదు. spirit of work వారు ఏదైనా work తీసుకున్నారంటే ఆ work పూర్తి అయినదాకా రాత్రి ఏడుగంటలైనా

sri sathyasai vahanamrutam

ఇంటికిపోరు. మనవారు అలాకాదు, ఇంకా ఒక కాలుభాగము వర్క్ ఉన్నా సరే గం॥ 4-30ని.లకు ఎక్కడికక్కడ వదిలేసి ఇంటికివెళ్లి పోతారు. జపాన్‌లో మేనేజరు వచ్చి ఏమి నాయనా! బెల్‌కొట్టారు అంటే లేదుసార్. Is is my duty అంటారు. వాళ్ల duty వాళ్ళు చేస్తుంటారు. అది పూర్తి చేసినప్పుడే వారికి self satisfaction. అదే తృప్తి. కనుక self satisfaction కావాలి. Confidence అంటున్నారు. ఆత్మతృప్తి. ఈ confidence అనేది ఎక్కడనుండి వచ్చింది. ఈ confidence అనేది consciousness నుండి వచ్చింది. Conscience అనేది నీలోపల ఉంటుంది. Consciousness is everywhere. సర్వత్రా ఉంటున్నది. సర్వత్రా ఉండిన ఈ confidenceను నీలో కొంతవరకు ఇముడ్చుకున్నావు. నీలో ఇముడ్చుకున్న ఈ confidenceను సర్వత్రా ఉన్నటువంటి consciousnessలో ఏకం చేయాలి. ఈ విధముగా ఏకం చేయటానికి ఏమి చేయాలి? Sports కోసమని బెలూన్లు అంతా వూదుతున్నారు. ఊదినాము దానిని బాగా కట్టివేశాము. కానీ సర్వత్రా ఉండినటువంటి గాలి ఈ బెలూన్‌లో ఉంది. కానీ సర్వత్రా ఉన్న గాలి లోపల ఈ బెలూన్‌లో ఉన్న గాలి చేరటానికి వీలులేదు. ఇది ప్రత్యేకంగా నిలిచిపోయింది. సర్వత్రా ఉండి స్వేచ్ఛగా సంచరించే ఈ గాలి consciousness. ఈ బెలూన్‌లో కట్టివేసిన గాలి conscious. ఈ conscious అనేది consciousness లో ఎప్పుడు చేరుతుంది? ఈ బెలూన్ ఊది ఊది ఊదేటప్పటికి ఒక్కసారి బరస్ట్ అయిపోతుంది. ఈ బరస్ట్ అయిపోయేటప్పటికి సర్వత్రా ఉన్న గాలిలో ఈ బెలూన్ గాలి కూడా కలిసి పోతుంది. కనుక ఈ బెలూన్‌లా ఉన్న హృదయాన్ని విశాలం విశాలం చేసుకుంటూ పోతే ఇది కట్టకడపటికి భిన్నత్వమనేది పోయి ఏకత్వమేర్పడుతుంది. కనుక ఈ consciousness లోపల మీలో ఉన్న conscious చేరాలి. ఇది మూడు స్థాయిలు.

Conscious, conscience, consciousness. ఈ conscious అనేది throughness. Conscience అనేది through heart. కనుక senses నుండి heart పోవాలి. Heart విశాలం కావాలి. నీవు heartను పెద్దదిగా చేసుకుంటే అది జబ్బు అయిపోతుంది. Heart enlargement అంటారు. అది కాదు. Physical heart కాదు. Spiritual heart. ఈ spiritual heartను విశాలం చేసుకోవాలంటే అంతా

sri sathyasai vahini amrutam

ఒక్కటే అనే ఏకత్వానికి రావాలి. ఆకలి నాకూ ఒక్కటే నీకూ ఒక్కటే. నా ఆకలికి నేను రెండు చపాతీలు తినవచ్చును. నీఆకలికి నీవు ఆరు ఇడ్లీలు తినవచ్చును. ఇంకొకరు అతని ఆకలికి అరకిలో rice తినవచ్చు. 'అన్నములవి వేరు ఆకలి ఒక్కటే' అన్నారు. అందరియందు ఉన్న సమత్వాన్ని మనము తీసుకోవాలి. వ్యక్తులు వేరువేరుగా ఉండవచ్చును. Pain గాని pleasure గాని అదరికీ ఒక్కటే. ఒకరు control చేసుకోలేకపోవచ్చు. ఒకరు control చేసుకోగలిగి ఉండవచ్చు. అది వారివారియొక్క will power పైన ఆధారపడి ఉంటుంది. కానీ pain and pleasure ఒక్కటే. అయితే pain లేకుండా pleasure, pleasure లేకుండా pain ఉండటానికి వీలు లేదు. ఈ రెండూ ఒకదానికొకటి చేరిఉంటాయి. ఎండలోనే నీడ ఉంది. ఇది మీరు అంగీకరించక తప్పదు. ఒక చెట్టు పైన సూర్యుడు ఉన్నాడు. ఆ చెట్టు నీడలో కొంతమేర నీడ ఉన్నది. కొంత మేర ఎండ ఉంటున్నది. ఈ shadeకు కారణము ఏమిటి? ప్రక్కనున్న ఎండయే. అక్కడ ఎండ ఉంటున్నది అని తెలుసుకోటానికి కారణం ఏమిటి? ఆ ప్రక్కనున్న shade. కాబట్టి ఎండను shadow గుర్తింపచేస్తుంది. Shadowను ఎండ గుర్తింపచేస్తుంది. ఎండనీడలు రెండునూ ఒకదానికొకటి సంబంధమైనటువంటివే. అదేవిధముగా మనకి pain and pleasure రెండూ సంబంధమున్నవే. Painలో pleasure ఉంది. Pleasure లో pain ఉంది. అయితే pain ఎప్పటికి pleasue కాదు.

దానికొక చిన్న ఉదాహరణము. నీ కడుపులో నొప్పి వచ్చింది. డాక్టరు వచ్చి తక్షణమే ఆపరేషన్ చేయాలంటాడు. కత్తి తీసుకుంటాడు. నీ కడుపును కోసేస్తాడు దోసకాయ కోసినట్లు. కానీ ఆ కోయటం చేత నీయొక్క నొప్పి నివారణ అవుతుంది. ఇక్కడ మీరు చక్కగా గుర్తించాలి. పుట్టిన pain. పోవాలంటే పెట్టిన pain ను అనుభవించాలి. నీకడుపు నొప్పి పుట్టిన pain. డాక్టరు కోసినది పెట్టిన pain. డాక్టరు పెట్టిన pain నీవు అనుభవిస్తేనే నీలో పుట్టిన pain నివారణ అవుతుంది. ఒక దానికొకటి సన్నిహిత సంబంధబాంధవ్యము ఉంటున్నది. కనుక వ్యాపార సంబంధమైన management లో కూడా ఈ విధమైన విషయాలు మనం చక్కగా plan వేసుకుంటూ పోవాలి. ఈ planning అంతా ఒక ఆత్మతత్త్వము. Awareness of Atma దీనిని మనం చక్కగా గుర్తించుకుంటే చాలు దీనిచే enquiry of thoughts. దీనిని మన పూర్వీకులు ఎలా అనుభవించారు? వారు ఎన్నిబాధలకో గురైపోయారు.



srisathyasaivachanamrutam

## సత్యమును మించిన ధర్మము లేదు

సత్యంకోసమని హరిశ్చంద్రుడు ఎన్ని బాధలో పడ్డాడు. కట్టకడపటికి భార్య బిడ్డలను కూడా అమ్ముకున్నాడు. కాటికాపరిగా తాను జీవిస్తూ వచ్చాడు. ఒకనాడు కాటికాపరిగా పనిచేస్తున్నాడు. ఒక గొప్ప కోటీశ్వరుడు మరణించాడు. కోటీశ్వరుడైతే వానిని కొంపలో పెట్టుకుంటారా వీలుకాదు. చచ్చిన తరువాత అతనిని శ్మశానానికి తీసుకువచ్చారు. అతని స్థానము అదే. కావలసినంతమంది వచ్చారు. అక్కడపెట్టారు. అగ్ని పెట్టారు వెళ్లిపోయారు. ఇక్కడ పాపం హరిశ్చంద్రుడు. చక్రవర్తి ఏనాడు ఇటువంటి దృశ్యము చూడలేదు. క్రిందపడిపోయిన కలపనంతా ఎత్తి వేస్తున్నాడు. ఆ శవం పూర్తిగా కాలిపోవాలి. ఒక పెద్ద కట్టపెడతారు శవంపైన. ఎందువల్లనంటే spinalchord కి నిప్పు తగులుతే లేచికూర్చుంటుంది శవం. కనుక అది లేవకుండా ఉండటానికి పెదకట్ట పెడతారు. ఈ వచ్చినవారంతా పెద్ద షాహుకార్లు కదా! ఏమిటి ఈ పెద్ద కట్ట వీనిగుండె పైన పెడుతున్నారు. తీసివేయండి అన్నారు. కాసేపయ్యేసరికి అది లేచి కూర్చుంది. చూశాడు పాపం. తిరిగి ఇతను మేల్కొన్నాడు ప్రాణం వచ్చింది. తిరిగి పడిపోయాడు అప్పుడు హరిశ్చంద్రుడు అనుకున్నాడు.

**మాయామేయ జగంబె నిత్యమని సంభావించి మోహంబునన్**
**నా యిల్లాలు నాకుమారుడని ప్రాణంబుండునందాక ఎం**
**తో యల్లాడిన నీ శరీరమిపుడిందుం కట్టెలన్ కాలుచో**
**ఆ యిల్లాలును రాదు పుత్రుడును తోడైరాడు తప్పింపగన్.**

అని ఎంతో చింతించాడు. ఈ సత్యాన్ని గుర్తించాడు. హరిశ్చంద్రుడు. ఎట్టివానికైనా తప్పునది కాదు. కోటీశ్వరుడుకాదు. కూటిపేదకాదు. నా జీవితము అంతే అనుకున్నాడు. ఈ సత్యాన్ని గుర్తించుకోకుండా ఎన్నిరకములైన ఆదర్శములు ఆచరిస్తూ వచ్చారు. అదే ఆ హరిశ్చంద్రుడు చేసినది. ఎంతమంది ఆదర్శముగా తీసుకుంటున్నారు. వాళ్ళు కాశీకి వెళ్లిపోతున్నారు రాజ్యాన్నంతా వదిలిపెట్టి కారణమేమిటి? విశ్వామిత్రుని అప్పు చెల్లించటం కోసం. చంద్రమతి వెనుకనే వస్తోంది పాపం. ఇంక ఈ నక్షత్రకుడు ఉన్నాడు. వాడు మాటిమాటికి హింసిస్తున్నాడు. ఇంకా ఎప్పుడిస్తారని. అప్పుడు భార్య చెబుతుంది. ఒకరికొకరు సన్నిహిత సంబంధ

sri sathyasai vachanamrutam

బాంధవ్యముతో ఉండేవారు. ఈ దుఃఖసముద్రములో మనం పడ్డాము. ఎదురీదితే గట్టు చేరతాము. అలసిపోతే మునిగిపోతాము. ఎదురు ఇదివెళితే మనం దీనిని సాధిస్తాము. అలసిపోతే మునిగిపోతాము. కనుక మనం ఈదాలి. ఒకరికొకరు ఈ ధైర్యం అనేదానిని అందించుకోటం చేత హరిశ్చంద్రుడు అంత సత్యాన్ని పాలిస్తూ వచ్చాడు. కనుక ఒకరికొకరు ధైర్యాన్నిచ్చే సలహాలు నేర్చుకోవాలి. ఇవన్నీ కూడా ఇతిహాసం.

జాబిలికూడా వాదించాడు రామునితో, రామా! నీవు పిచ్చివాడవు. ఈ దశరథుడిచ్చిన మాటను దశరథుడు దక్కించుకోవాలి గాని నీవెందుకు ఈ విధముగా చేస్తున్నావు. ఈ ఇక్ష్వాకుల వంశములో ఆడినమాట తప్పరాదు. తండ్రి తప్పినా నేను తప్పినా ఇద్దరం ఒకటే, మాకులం ఒక్కటే, కులానికి ఎలాంటి అపకీర్తి రాకూడదు. మా వంశానికి ఏ విధమైన కళంకం తెప్పించకూడదు. ఎవరు తప్పినా నాయొక్క వంశమున కొస్తుంది అపకీర్తి. ఆ వంశములో పుట్టినందుకు నేను ఇది కాపాడాలి అన్నాడు.

**కులములో ఒకడు గుణవంతుడుండిన**
**కులము వెలయు వానిగుణము వెలయు**
**వెలయు వనములోన మలయజంబున్నట్లు**

ఒక పెద్ద అడవిలో మంచి జాస్మిన్ ట్రీ ఉంటే ఆ అడవికంతా మంచి సువాసనను అందిస్తుంది. అదేరీతిగా కులములో ఒక వ్యక్తి మంచి గుణవంతుడంటే ఆ కులానికంతా మంచి సుగంధాన్ని అందిస్తుంది. ఆ కులములో ఒక చెడ్డవాడుంటే ఆ కులానికంతా చెడ్డపేరు వస్తుంది. రాక్షసకులములో పుట్టాడు ప్రహ్లాదుడు. కాని అడవిలో మల్లె తీగవలె ఉంటున్నాడు ప్రహ్లాదుడు. కనుకనే ఆ ప్రహ్లాదుని మనుమడు భగవంతుని అనుగ్రహమునకు పాత్రుడయ్యాడు. బలిచక్రవర్తికి కేవలం భగవంతుడే వచ్చి మోక్షాన్ని ప్రసాదించాడు. కనుక కులములో ఒక్క గుణవంతుడుండిన చాలు. కులమునకే మంచిపేరు. చెడ్డపేరు తెచ్చుకోకూడదు. మూడు నెలలుగాని మూడు సంవత్సరములుగాని కాలేజీలో మంచిపేరు తెచ్చుకోవాలి. అలాంటి పిల్లవాడు ఈ కాలేజీ వదలి పోయాడని అందరికీ ఒక విధమైన feeling రావాలి. అలాలేకుండా కాలేజీలో వీడెప్పుడు పోతాడా అనే feeling మాత్రం రాకూడదు.



srisathyasaivachanamrutam

అలానే మనం managerగా ఉన్నామంటే workers కి అంతా వీడెప్పుడు వెళ్ళిపోతాడా అనే భావన రాకూడదు. Workers పైన సరియైన ప్రమాణములు మనం వినియోగించినప్పుడు workers అంతా ఈ manager పోకూడదని ప్రతిమారి అక్కడే ఉంటుకుంటారు. ధనముపైనగాని, ఇంక్రిమెంటుపైనగాని మీరు ఏ విధమైన ఆలోచన పెట్టుకొనరాదు. Work work. నీ work ని బట్టి ఆ యజమానికే ఒక విధమైన భావం బయలు దేరుతుంది. ఈనాడు భారతదేశంలో ఈ యొక్క వీక్‌నెస్ ఎక్కువై పోయింది. పనిచేసేది తక్కువ, జీతం అడిగేది ఎక్కువ. ఎంత ఇస్తున్నాగానీ ఇంకా ఇవ్వమని ప్రతీ సంవత్సరం స్ట్రైక్. జీతం పెరిగే కొలది పదార్థముల ధరలు పెరిగిపోతున్నాయి. ఇంక ఈ ప్రైస్ ఎలా డౌన్ అవుతాయి. కావటానికి వీలులేదు. ఈ జీతాలు తగ్గితేనేగాని ప్రైస్ తగ్గిపోవు. ఇది బిజినెస్‌లో చాలా ప్రధానమైన విషయం. మన ప్రపంచమనేది సరియైన స్థితిలో బ్యాలెన్స్‌గా రావాలి. Profit and loss ఈ రెండింటియొక్క సమన్వయాన్ని మనం చూసుకోవాలి. ఎక్కువ ప్రాఫిట్ వచ్చిందంటే మన సంస్థలో ఏదో ద్రోహం జరిగింది. అని విచారణ చేయాలి. కానీ ఈనాడు ఆ విధంగా విచారణ చేయటం లేదు. ప్రాఫిట్ ఎక్కువ వచ్చిందంటే ఆహా అని మీకు ఇంక్రిమెంటు ఎక్కువ ఇస్తానంటాడు. చెడ్డను పురికొల్పుతున్నారేగాని మంచిని పురికొల్పటం లేదు. ఈనాడు చెడ్డనే చాలా attractiveగా ఉంది. సత్యము, మంచి అనేటువంటివి వెదికినా కనుపించటం లేదు. ఏదోపిచ్చి పిచ్చి మాటలతో కాలాన్ని వ్యర్థం చేస్తే ఆహా! వాడు నాతో చక్కగా మాట్లాడాడు అని ఆ మాటలకంతా విలువనిస్తావు.

**హృదయాలను పవిత్రంగా ఉంచుకోండి**

పవిత్రమైన బ్రహ్మముహూర్తంలో సుప్రభాతం చెప్పాలంటే ఎందుకు సుప్రభాతం చెప్పాలి అని ఒక ప్రశ్న. ఇది కేవలం ఎన్ని జన్మల ఖర్మమో యీ పదాలు రావటం. సుప్రభాతము అంటే ఏమిటి తనలో ఉన్నదైవత్వము మేల్కొల్పటమే. తనలో నున్న మంచి తాను మేల్కొల్పటమే. బ్రహ్మముహూర్తము లోపల అనేక సద్భావములు వస్తాయి. కేవలం సోమరిపోతులకే ఇలాంటి భావము. మానవత్వము మేల్కొలపాలంటే బ్రహ్మముహూర్తము లోపల పవిత్రమైన వాటినుంచి ఈ ప్రణవము వలన ఆత్మతత్త్వము మేల్కొంటుంది. అలాంటి బ్రహ్మ ముహూర్తము చాలా

srisathyasaivachanamrutam

అరుదు. బ్రహ్మముహూర్తములో మనలో ఉన్న స్పిరిట్ మనం మేల్కొలపాలి. ఆ పలుకు సార్థకమవుతుంది. భావము సార్థకమవుతుంది. హృదయము పరిశుద్ధమై పోతుంది. తెల్లవారి పనిచేసేవారికి చాలా ఉల్లాసముగా ఉంటుంది. ఈ సుప్రభాతము కోసము లేవవలసి వచ్చిందే అని వారు గొణుక్కుంటూ గొణుక్కుంటూ ఉంటే ఆనాడంతా ఏడ్చుకుంటూనే జీవితాన్ని గడపవలసి వస్తుంది.

ఈనాడు పరిస్థితి ఎలా ఉందంటే మీకు బాగా తెలుసు. ఇంటిలో లేచేటప్పటికి తల్లిదండ్రులు పోట్లాడుకుంటారు. పిల్లలు లేచేటప్పటికి తిట్టుకుంటూ ఉంటారు. తల్లిదండ్రులు తిట్టుకుంటూ లేస్తే పిల్లలు కొట్టుకుంటూ లేస్తారు. చూశారా! తిట్టుకుంటూ ఉండే తల్లిదండ్రులకు కొట్టుకుంటూ ఉండే పిల్లలు పుడతారు. ఇది దాంట్లో ఉన్న అంతరార్థము. మహా భారతములోపల సుభద్రగర్భములో అభిమన్యుడు ఉంటున్నాడు. ఆమె ఉపశాంతి నిమిత్తమై అర్జునుడు పద్మవ్యూహాన్ని గురించి చెబుతున్నాడు. ఆమె వింటూ వింటూ కన్నుమూసింది నిద్రవచ్చింది. కానీ లోపల ఉన్న బిడ్డ ఊ కొడుతూ ఉన్నది. తక్షణమే వచ్చాడు కృష్ణుడు. అర్జునా! నీవు పద్మవ్యూహాన్ని గురించి ఎవరికి చెప్తున్నావు. సుభద్రకు చెబుతున్నావా కాదు. కాదు లోపలున్న శిశువు వింటున్నాడు. నీవు చెప్పకూడదు. పద్మవ్యూహంలో ప్రవేశించేవరకు చెప్పాడు. కృష్ణుడు వచ్చి అడ్డం చెప్పేటప్పటికి వెలుపలకు వచ్చే విషయం తెలియలేదు. కనుకనే అభిమన్యుడు పద్మవ్యూహం లోకివెళ్ళాడు కానీ ఎట్లారావాలో తెలియలేదు. చనిపోయాడు. లోపల ఉన్న బిడ్డకూడా ఈ విషయములు శ్రవణం చేస్తూ ఉంటాడు. మన హృదయములో ఉన్న తత్త్వము ప్రతిదానిని వింటుంది. దీనినే ఆత్మసాక్షి అంటారు. అన్నీ వింటుంటాది. యద్భావం తద్భవతి.

మనము ఎలాంటి భావముతో చేస్తామో అలాంటి ఫలితమే మనకు లభిస్తుంది. మంచిభావముతో పవిత్రమైన భావముతో మనము చెయ్యాలి. సంస్కృతములో విన్నారు యద్భావం తద్భవతి అని. చైనావారు కూడా దీనిని అనుభవిస్తూ వచ్చారు. వారు కమ్యూనిష్టులు. Think at the man so is the man. అన్నారు. కమ్యూనిస్టులు కూడను యద్భావం తద్భవతి యని ఒప్పుకుంటున్నారు. కనుక మంచి భావములతో లేచినప్పుడు మంచి దినముగా మనము గడుపుతాము. లేకపోతే ఆనాడు తిట్టించుకోవటమో దుర్భాషలో మనకు వస్తూ

srisathyasaivachanamrutam

ఉంటాయి. లేచిన తక్షణమే పరిశుద్ధమైన భావముతో భగవత్ప్రార్థన చేయటం అత్యవసరము. తన consciousను తాను మేలుకొలపాలి. అప్పుడే అన్ని విధముల ఆనందము ననుభవిస్తాము.

**స్వామికి అన్నీ తెలుసు అదే డివినిటీ**

విద్యార్థులందరు కూడ మన వర్క్ మనం చేయాలి. మన బాధ్యత మనం అనుభవించాలి. మన క్రమశిక్షణ మనం పాటించాలి. అనే విషయము మీరు గుర్తించాలి. మీరనుకోవచ్చును సాయిబాబా వ్యాపారము గురించి, మేనేజ్‌మెంటు గురించి చెప్తున్నారు. చాలా పొరపాటు ఒక్క మేనేజుమెంటు కాదు నైతిక, భౌతిక, ఆధ్యాత్మిక, కర్షక అన్ని సంగతులు స్వామికి తెలుసు అదే డివినిటీ. ఇంజనీరింగులో చాలా ప్రావీణ్యత ఉంది. మీరు చూస్తున్నారు. ఎక్కడా మాప్‌లో లేదు. నీవు అనీ ఇట్లా ఇట్లా చేయమని జోగారావుకి ఇచ్చాను. అదంతా స్వామి చేసింది. ఎంత సిమ్మెంటు వేశారు. ఎంత కాంక్రీటు కలపాలి. ఎన్నింటికి ఎన్ని కలిపారు. ఇవన్నీ స్వయంగా చూడటం. ఇంకేదైనా జబ్బు చేస్తే ఫలాని ఔషధము అని అల్‌రజాకు చెబుతూ ఉంటాను. స్వామికి మందుల సంగతి ఎట్లా తెలుసని అనుకుంటాడు. మొన్న మధ్యాహ్నం రెండుగంటలు. పాపం కింద తూగుతున్నాడు ఖయూల్‌దాస్. అల్‌రజాను పిలుచుకు రమ్మన్నాను. తక్షణమే రమ్మనమనేటప్పటికి పాపం నిద్ర పోతున్నాడు పై జమావేసుకుని. ఒక జట్కావాలా మాదిరి వచ్చాడు. స్వామికేమైందో అని భయపడ్డాడు. చాలామంచివాడు. కుమార్ తల్లికి heart attack వచ్చింది. నీవు తక్షణమేపోయి ఫలాని ఇంజక్షన్ చేయమన్నాను. అక్కడపోయి చూస్తే పల్సులేదు. ఏమిటి పల్సులేదు ఏమీలేదు. ఫలాని ఇంజక్షను చేయమన్నారు. ఈ ఇంజక్షను మనదగ్గరలేదే అన్నాడు. నీ బాగ్‌లో వెదుకు చిక్కుతుంది అన్నాను. ఎందుకంటే రెండుగంటల సమయంలో ఆసుపత్రికి పోవటానికి వీలులేదు. వెదికాడు. పైనే చిక్కింది అది. తక్షణమే ఆ ఇంజక్షన్ యిచ్చేశాడు. ఆ డాక్టరుకే ఆశ్చర్యము వేసింది. ఈ మందుల్లో కూడా నేను చాలా expertని. దానికే ఇప్పుడు అల్‌రజా సాయిరాం మెడిసిన్ అని పేరుపెట్టాడు. అర్థం సోడా బైకార్బనేటు అర్థం మేగ్‌సల్ఫురెండు కలిపివేస్తే గ్యాస్ పూర్తి పోతుంది. చాలా ఆశ్చర్యము వేస్తుంది స్వామికి ఎట్లా తెలుసని.

sri sathyasai vachanamrutam

ఒక్క మందుల విషయమే కాదు. ఇంజనీరింగు, law ఏదైనా కూడను అన్నీ స్వామికి తెలుసు. ఒక్క ఆధ్యాత్మిక తత్త్వమే స్వామికి తెలుసు అనుకుంటారు. నేను ఆధ్యాత్మికవేత్తనుగాను. divinity. ఇంజనీరింగుకాని, మెడిసిన్‌గాని, ఆధ్యాత్మికముగాని నేను ఏనాడు ఒక్క బుక్కు చదవను. వీళ్లంతా చూస్తుంటారు రాధాకృష్ణ, కారుణ్యానంద. ఒక్క సనాతన సారథి మటుకు తీసుకొని చూస్తాను. అదికూడా ఎందుకు చూస్తాను మన నరసింహన్ తప్పులు వ్రాస్తూ ఉంటాడు. ఆ తప్పులు చెప్పేకోసం చూస్తూ ఉంటాను. ఇంక ఏ బుక్కుముట్టను. చాలామందికి చెప్తాను. ఈ బుక్కుల పిచ్చి నీకెందుకు వచ్చింది. చదివేకొలది confusion అయిపోతుంది. ఉండే భావాలంతా చెదిరిపోతాయి. ఎవరి బెడ్‌రూమ్‌లో ఎక్కువ పుస్తకాలుంటాయో వారికి బుద్ధి తక్కువ రోగమెక్కువ అని తెలుస్తుంది. అయితే విద్యార్థి చదవవలసిందే. చదవటానికే వారు వచ్చారు. కనుక ఆధ్యాత్మికములో మాత్రమే కాకుండా అన్నింటిలో మాస్టర్ అదే డివినిటీ. దానిలో ఉన్న ప్రధానమైన ప్రాణసూత్రాలను గుర్తించాలి. మీకు చెప్పాను ఇంతకు ముందు. ఈ కార్బొరేటరు లోపల ఉండే జెర్రీ అనే వైరు స్వామి ఎప్పుడూ చూడలేదు. పెట్రోలు పోయేటందుకు వైరు అది. అది స్వామి ఎప్పుడూ చూడలేదు. అదిచాలా important. ప్రతి విషయం కారుకు గానీ ఇంక ఏ విషయంగానీ అన్నీ తెలుసుకొని ఉండాలి. మీరు ఏదో కేవలం ఆధ్యాత్మిక విషయంలోకాకుండా విషయంలో కూడా general మీరు తగిన జాగ్రత్త వహించాలి.

**గోవులుగా జీవించండి**

విద్యార్థులారా! ప్రతివిషయాన్ని కూడా మన సంస్థలోఉన్న నిబంధనలు ఒక ఫలితం నిమిత్తమైనటువంటివేకాని నిరుపయోగంగా నిర్మించినవిగావు. వాటిని చక్కగా పాటించిన వారికి భవిష్యత్తులో దాని విలువ మీకు తెలుస్తుంది. తాత్కాలికంగా మీకు సుఖంకోసం మీరు వీటిని విసర్జిస్తే భవిష్యత్తులో మీరు చాలా భయపడాల్సి వస్తుంది. హాస్టలుయందుగాని, మందిరమునందుగాని మరే విధమైన కాలేజీలోగాని మీయొక్క క్రమశిక్షణ చక్కగా పాటిస్తూరండి. క్రమశిక్షణే లేకపోతే మానవత్వమే క్షీణించిపోతుంది. కనుక ఆ డిసిప్లిన్‌ను బాధతోనైనా పాటిస్తే తరువాత ఎంతో సుఖాన్ని అనుభవిస్తారు. మొట్టమొదట పిల్లవానికి తల్లి అన్నం పెట్టినప్పుడు అంతా ఉమ్మివేస్తూ ఉంటాడు. కానీ తల్లి వదిలిపెట్టదు. బలవంతముగానైనా తినిపిస్తుంది.

srisathyasaivachanamrutam

తరువాత వాడు చక్కగా ముద్దలు ముద్దలు మింగేస్తాడు. ఆ అభ్యాసమే నీవు చేయకుండా పోతే వాడు జీవితాన్ని ఏ విధంగా చూసుకోగలడు. కనుక క్రమశిక్షణను మీరు బాధతోనైనాసరే తప్పనిసరిగా నేను సుప్రభాతానికి పోవాలి, తప్పనిసరిగా ఓంకారానికి పోవాలి, తప్పనిసరిగా భజనకు పోవాలి అని కఠినంగా చెప్పటంలో భవిష్యత్తులో మీరు ఆనందాన్ని అనుభవిస్తారు. లేకపోతే మీరు జీవితమంతా కూడా దున్నపోతు జీవితముగా గడచిపోతుంది. కేవలము మానవత్వమే ఉండదు అక్కడ. దున్నపోతు అంటే మీకు తెలుసుకదా! ఎంత వర్షము కురుస్తున్నా అది తోకకూడా అల్లాడించదు. అంత insensitive అది. అదే ఆవు కనుక అయితే తక్షణం పరుగెత్తిపోతుంది. కనుక పవిత్రమైన గోవులుగా జీవించాలిగాని దున్నపోతులుగా జీవించకూడదు.

మూడు దినములనుండి నేను ఒక కప్పు butter milk మాత్రమే తీసుకుంటున్నాను. ఏదో శరీరానికి బాధలు వస్తూ ఉంటాయి. పోతూ ఉంటాయి. దానివల్ల కారుణ్యానందపోవద్దని చెప్పాడు. వెళ్ళకపోవటం భావ్యము కాదు. పిల్లలకు మాట ఇచ్చాను. వారు బాధపడతారు. స్వామియొక్క ప్రతిజ్ఞ కాని పనులు కాని తూచ తప్పకుండా నడుచుకుంటూ వస్తుంటారు. స్వామి బయలుదేరేముందు రాధాకృష్ణ butter milk ఇచ్చాడు. స్వామి కాలేజీలో వారు పాటించినా పాటించకపోయినా ఇచ్చినమాటను దక్కించుకోటానికి ప్రయత్నించాలి. అది నేర్చుకోవాలి మొట్టమొదట. నా కార్యక్రమము ఏ ఒక్కటి కూడ నేను తప్పను. ఒక తూరి నేను రాజమండ్రిలో ప్రోగ్రాము ఇచ్చాను. అక్కడకు సరిగ్గా వెళ్ళాను. అప్పుడు ఈ బ్రిడ్జి లేదు. పడవలో పోవాలి. ఆ బోటులో పోయేటప్పుడు గోదావరి బ్రిడ్జిపైకి ప్రవహిస్తోంది. రైల్వే బ్రిడ్జిని తాకుతుంది. బోటు పోవాలంటే బ్రిడ్జి క్రిందుగా పోవాలి. అక్కడికి కలెక్టర్, ఎస్.పి. అంతా వచ్చేశారు. బోటు మీద రావటానికి వీలులేదని. నేను తొమ్మిది గంటలకు అక్కడు పోయి ఇల్లు open చేయాలి. రామకృష్ణ అని ICS Officer ఉండేవాడు. వారి ఇల్లు open చెయ్యాలి. అప్పుడు నేను చెప్పాను. తొమ్మిది గంటలకు అక్కడకు పోయి చేరాలి. చాలా dangerగా ఉంది. ఎవరిపడవలు పోవటానికి వీలులేకుండా నీరు సుళ్ళు తిరిగి పోతోంది అన్నారు.

అప్పుడు మద్రాసు ఆంధ్ర ఒకే రాష్ట్రములుగా ఉండేవి. అప్పుడు హనుమంతరావు

srisathyasaivachanamrutam

ట్రాన్సుపోర్టు కమీషనరుగా ఉండేవాడు. ట్రాన్సుపోర్టు మినిష్టరు గోపాలరెడ్డి, అందరూ స్వామితో వెళ్ళాలి. అక్కడ వారు చెప్పారు ఏదైనా గ్యారంటీ ఇవ్వాలన్నారు. మేము చెప్పాము. కలెక్టరుగారు మేము వినకుండా వెడుతున్నాము ఏమి జరిగినా మా బాధ్యత అని. హనుమంతరావుని undertaking యివ్వమన్నాను. నేను ఆఫీసరుగా ఉన్నాను ఎట్లా వ్రాసి ఇచ్చేది అన్నాడు. కాగితము తీసుకొని నేనే వ్రాసి ఇచ్చాను. నాకు ఏవిధమైన డేంజర్ జరగదు. వెళ్ళాము, బ్రిడ్జి దగ్గరకు పోయేటప్పటికి బ్రిడ్జికి తగులుతున్నాదిబోటు. తగిలితే బోటు పడిపోతుంది. రాజమండ్రి ప్రజలంతా గట్టుపైనుండి చూస్తున్నారు. సాయిబాబా వస్తారు. ఎట్లా వస్తారు ఎట్లా వస్తారని. ఆ బ్రిడ్జి దగ్గరకు పోయాము. బోటు వంగింది. అవతలకు వెళ్లింది. బ్రిడ్జి ఎట్లా దాటిందో ఎవరికి తెలియదు. పోయి తొమ్మిది గంటలకు correctగా అక్కడ open చేశాను. ఈ పొద్దుకూడా 8'o clock అన్నాను. 8'o clock అయ్యేసరికి కారు దిగాను. ఎప్పుడైనా ఒకటి రెండు నిమిషాలు లేటైతే నావెంట వచ్చిన నరసింహన్ వల్లనే. స్వామి మాట సత్యము. సత్యమును పాటిస్తాను. మీరు కూడా అంతో ఇంతో పాటించటానికి ప్రయత్నం చేయండి. మీరు ఎక్కడికి వెళ్ళినప్పటికిని సత్యసాయి కాలేజీలో చదివిన పిల్లలంటే ఆదర్శము నిరూపించాలి.

**(తేది. 06-08-1989న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam